జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
మంగళవారం 18 నవంబర్ 2025 పేజీలు : 14






2 లో..

## మత్స్యకారుల అభివృద్ధికి కృషి చేస్తాం

# మిర్యాలగూడను రోల్ మోడల్ చేస్తా

మంత్రులు ప్రభుత్వ సహకారంతో
సామాజిక సేవే ధ్యేయంగా పనిచేస్తా
ఎమ్మెల్యే బి ఎల్ ఆర్



ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం మంత్రులు ప్రభుత్వ సహకారం తో మిర్యాలగూడను రాష్ట్రానికి రోల్ మోడల్ గా తీర్చిదిద్దుతానని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్) అన్నారు.

## శ్రీ హరి హర పుత్ర అయ్యప్ప స్వామి దేవస్థానంలో నిత్య అన్న ప్రసాద వితరణ



నార్కట్ పల్లి, నవంబర్ 17 ( ప్రజా జ్యోతి ):

శ్రీ హరిహర పుత్ర అయ్యప్ప స్వామి దేవస్థానంలో అయ్యప్ప భక్తులకు నిత్య అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు దేవాలయ చైర్మన్ బెల్లి వెంకటేశ్వర్లు తెలిపారు. సోమవారం అయ్యప్ప స్వామి భక్తులకు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జాల సైదులు మంజుల అన్నప్రసాదాలు స్వాములకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షులు జేరిపోతుల భరత్ గౌడ్, పల్లె తిరుమలేష్ గౌడ్, సట్టు సత్తయ్య, రవి, సతీష్ పాల్గొన్నారు.




8

## ఆడబిడ్డ సంరక్షణ అందరి బాధ్యత

ప్రతి గ్రామ పంచాయతీ లో విసిపిసి సమావేశాలను తప్పనిసరిగా నిర్వహించాలి
జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

## సుబ్బరాజుకు డాక్టరేట్



భూదాన్ పోచంపల్లి, నవంబర్ 17 (ప్రజాజ్యోతి)

మండలంలోని దేశముఖీ గ్రామంలో ఉన్న సెయింట్ మేరీస్ ఇంజనీరింగ్ కళాశాలలో ఇంగ్లీష్ విభాగంలో విధులు నిర్వహిస్తున్న అసిస్టెంట్ ప్రొఫెసర్ సుబ్బరాజు డా. బి.ఆర్. అంబేద్కర్ యూనివర్సిటీకి సమర్పించిన థీసెస్ క్యాస్ట్ జెండర్ మరియు సోషియో ఎకనామిక్ పర్సెప్షన్స్ అనే అంశంపై పరిశోధన చేసినందుకు గాను డాక్టరేట్ లభించింది. ఈ సందర్భంగా డాక్టర్ సుబ్బరాజు మాట్లాడుతూ పరిశోధనకు సహకారం అందించిన ప్రొఫెసర్ రాణి రజిత మాధురి (హెచ్ఓడి)కు అధ్యాపక బృందానికి, ఇతర శ్రేయోభిలాషులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు శుభాకాంక్షలు తెలియజేశారు.

## ధాన్యం కొనుగోలును వేవంతంగా పూర్తి చేయాలి

యాదాద్రి జిల్లా కలెక్టర్ హనుమంతరావు



2 లో..

## ప్రజావాణికి 42 దరఖాస్తులు



సూర్యాపేట కలెక్టరేట్,నవంబర్ 17(ప్రజాజ్యోతి):

సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం లో భూ సమస్యలకి సంబందించి 24 దరఖాస్తులు, మున్సిపల్ కమిషనర్లకి 4,జిల్లా ఇరిగేషన్ అధికారికి 2,సోషల్ వెల్ఫేర్ అధికారికి 2,మిగిలిన 10 దరఖాస్తులు వివిధ శాఖలకి చెందినవని,మొత్తం 42 దరఖాస్తు లు వచ్చాయాని వాటిని పరిష్కరించేందుకు శాఖల వారీగా పంపించటం జరిగిందని కలెక్టర్ ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ కే.సీతారామారావు , ఆర్డీఓ వేణు మాదవ్,మహిళా సంక్షేమ అధికారి కే. నర్సింహారావు, హౌజింగ్ పిడి సిధార్థ, ఇరిగేషన్ అధికారి,జడ్పీ డిప్యూటీ సి ఈ ఓ శిరీష, డి ఎస్ సి డి ఓ కే. దయానంద రాణి,డి పి ఓ యాదగిరి,డి ఈ ఓ అశోక్,డి ఐ ఈ ఓ బాను నాయక్,డి ఎం హెచ్ ఓ వెంకట రమణ,అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలును వేవంతంగా పూర్తి చేయాలి

కొనుగోలులో రైతులను ఇబ్బంది పెడితే చర్యలు తప్పవు

ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మిక తనిఖీ చేసిన

యాదాద్రి జిల్లా కలెక్టర్ హనుమంతరావు



**చౌటుప్పల్, నవంబర్ 17 ( ప్రజా జ్యోతి )**

మార్కెట్లలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండల కేంద్రంలోని మార్కెట్ యార్డులో ఉన్న ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సోమవారం సాయంత్రం చౌటుప్పల్ ఆర్డిఓ శేఖర్ రెడ్డి తో కలిసి జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. రైతులతో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హనుమంతరావు మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు వేగంగా పూర్తి చేయాలన్నారు. ఇప్పటివరకు ఎంత ధాన్యం కొనుగోలు చేశారు, కొనుగోలు చేసిన ధాన్యం వివరాలు టాబ్ ఎంట్రీ లు పూర్తి చేశారా అని అడిగి తెలుసుకొని ఎప్పటికపుడు పూర్తి చేయాలన్నారు. కొనుగోలు చేసినంత వరకు రైతుల ఖాతాల్లో డబ్బులు పడ్డాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. మిల్లర్ల వద్ద లారీలు ఆగుతున్నాయని, లారీల వచ్చిన వెంటనే అన్లోడ్ చేసి లారీలను కొనుగోలు కేంద్రాలకు పంపాలన్నారు. అవసరమైతే అదనంగా లారీలు పంపాలని తెలిపారు. కొనుగోలులో రైతులను ఇబ్బందులు పెడితే చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ హనుమంతరావు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతులు మండల వ్యవసాయ అధికారి ముత్యాల నాగరాజు, సింగిల్ విండో కార్యదర్శి వై రమేష్, తదితర అధికారులు, కొనుగోలు కేంద్రం నిర్వాహకులు, రైతులు పాల్గొన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ విద్యార్థుల దినోత్సవం వేడుకలు

**చౌటుప్పల్, నవంబర్ 17 ( ప్రజా జ్యోతి ):**

టీజీ ఆరెస్,జేసీసీజీ చౌటుప్పల్ లో అంతర్జాతీయ విద్యార్థుల దినోత్సవం సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ శ్రీమతి టి. విజిత మాట్లాడుతూ., విద్యార్థులు



ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించుకుని, అన్ని రంగాల్లో ప్రతిభ కనబరచాలని సూచించారు. విద్యార్థులు తమ అనుభవాలను పంచుకుంటూ, భవిష్యత్తు నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర విశిష్టమని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.



# కృష్ణమ్మ ఒడిలో ఎమ్మెల్యే చేతుల మీదిగా చేప పిల్లలు విడుదల

## మత్స్యకారుల అభివృద్ధికి కృషి చేస్తాం

## గంగమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే జయవీర్ రెడ్డి

## మత్స్యకార కుటుంబాలు హర్షం వ్యక్తం

**నాగార్జునసాగర్,నవంబర్ 17: ప్రజా జ్యోతి**

మత్స్యకారుల కుటుంబాలలో సంక్షేమమే తమ ప్రభుత్వ లక్ష్యమని నాగార్జునసాగర్ ఎమ్మెల్యే జయవీర్ రెడ్డి అన్నారు,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా చేప పిల్లల పంపిణీ కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నారు,ఈ కార్యక్రమంలో భాగంగా సోమవారం నల్గొండ జిల్లా మత్స్యశాఖ ఆధ్వర్యంలో జిల్లా మత్స్యశాఖ అధికారి రాజారాం నాగార్జునసాగర్ జలాశయంలో



27 లక్షల ఉచిత చేప పిల్లల పంపిణీ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు, ఈ నేపథ్యంలో ముందుగా సోమవారం 10 లక్షల చేప పిల్లలను విడుదల చేసేందుకు ఏర్పాట్లు చేశారు,ఈ కార్యక్రమానికి నాగార్జునసాగర్ శాసనసభ్యులు కుందూరు జయవీర్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు, వారికి,జిల్లా మత్స్యశాఖ అధికారి పూల బొకే ఇచ్చి గణ స్వాగతం పలికారు,స్థానిక మత్స్యకారుల సంఘం నాయకులు ఎమ్మెల్యే కు సాలువా కప్పి ఘనంగా సన్మానించారు,ఆ తరువాత మత్స్యశాఖ అధికారులు మరియు మత్స్యకారులతో కలిసి,గంగమ్మ వడిలో పసుపు కుంకుమ పువ్వులు వేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు,ఆ తరువాత కృష్ణా నదిలో చేప పిల్లలను విడుదల చేశారు,అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ మత్స్యకార కుటుంబాల సంక్షేమమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు మత్స్యకారుల అభివృద్ధికి తాను ప్రత్యేక కృషి చేస్తానని తెలిపారు,రాష్ట్ర వ్యాప్తంగా అన్ని చెరువుల్లో



చేపపిల్లలను వేసి మత్స్యకారుల జీవితాల్లో వెలుగులు నింపాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆశయం మేరకు నాగార్జునసాగర్ కృష్ణ నదిలో చేప పిల్లల పంపిణీ చేయడం జరిగిందన్నారు,చేప పిల్లల పంపిణీ ద్వారా మత్స్యకారుల కుటుంబాల్లో వారిఅభివృద్ధికి అండ



తోడ్పడుతాయని ఆయన పేర్కొన్నారు,ఈ సందర్భంగా జిల్లా మత్స్యశాఖ రాజారాం మాట్లాడుతూ ప్రభుత్వం చేపడుతున్న ఉచిత చేప పిల్లలను పూర్తిగా స్థాయిలో లెక్కించి విడుదల చేసే వరకు మత్స్యకారుల సహకార సంఘం సభ్యులు అందుబాటులో ఉండాలనరు చేప పిల్లల పంపిణీలో ఎలాంటి ఇబ్బందులు ఉన్న అధికారులకు తెలియపరచాలన్నారు,పంపిణీలో ఏదైనా సమస్యలు తలెత్తితే వెంటనే పరిష్కరించే దిశగా కృషి చేస్తానని తెలిపారు,మొత్తం చేప పిల్లలు27,లక్షలు అందులో రోహు13 లక్షల 50 వేలు,కట్ల10 లక్షల80 వేలు,మిరగల రెండు లక్షల 70 వేలు,విడుదల చేస్తున్నట్లు తెలిపారు,ఈ సందర్భంగా మత్స్యకారుల సంఘం అధ్యక్షులు రమణ మాట్లాడుతూ ?ప్రభుత్వం ఉచిత చేప పిల్లలను పంపిణీ చేయడం చాలా సంతోషకరం మత్స్యకారుల అభివృద్ధికి తోడ్పడుతున్న ఎమ్మెల్యే జయవీర్ రెడ్డి కి ప్రభుత్వానికి,మత్స్యశాఖ అధికారులకు,సంఘ సభ్యుల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నానని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మధుకురి రాంబాబు,మాజీ కౌన్సిలర్ రామకృష్ణ, యువజన కాంగ్రెస్ నాయకులు నాగరాజు,ఓబిసి నాయకులు జంగన్న,జిల్లా మత్స్యశాఖ సూపర్డెంట్ శ్రీను,సీనియర్ అసిస్టెంట్ ప్రసాద్,జూనియర్ అసిస్టెంట్ రవి, ఫీల్డ్ ఆఫీసర్స్ అలీ,కిషోర్,రఘురామ్,మధు నాగార్జునసాగర్ మత్స్యకారుల సంఘం కార్యదర్శి కందల తాతారావు,ఉపాధ్యక్షులు మైలపల్లి వెంకటేష్,మాజీ అధ్యక్షులు కోడా అప్పారావు,కమిటీ నెంబర్ లు,సభ్యులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నందీశ్వరుని అభిషేకంలో పాల్గొన్న తెలంగాణ డిప్యూటీ ట్రాన్స్పోర్ట్ కమిషనర్ డా.వాణి

**సూర్యాపేట రూరల్,నవంబర్ 17 (ప్రజాజ్యోతి)**

:మున్సిపల్ పరిధిలోని పిల్లలమర్రి శివాలయాల్లో కార్తీక సోమవారం సందర్భంగా తెలంగాణ డిప్యూటీ ట్రాన్స్పోర్ట్ కమిషనర్ డా.వాణి దేవాలయాలను సందర్శించారు.ఈ సందర్భంగా త్రికుటాలయంలో నందికి పంచామృతాలతో అభిషేకం చేశారు.ముందుగా నామేశ్వర,ఎరకేశ్వర స్వామి దేవాలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చారిత్రక సంపదను కాపాడుకోల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.అనంతరం



ఆమెను దేవాలయ కమిటీ చైర్మన్ గవ్వ వెంకటకృష్ణారెడ్డి సన్మానించారు.ఆమె వెంట డిటివో లు జయ ప్రకాష్ రెడ్డి,లావణ్య ఎంవిఐలు కొండయ్య, ఆదిత్య, ఎఎంవిఐలు, సిబ్బంది ఉన్నారు.



# కుమ్మరులు ఐక్యతతో
# ముందుకు సాగాలి

**వృత్తి పరిరక్షణతో పాటు యువతలో కుమ్మరి వృత్తి పట్ల ఆసక్తి పెంచాలి**

**కుమ్మరి కుల హక్కుల సాధన కోసం యువత ముందుకు సాగాలి**

**తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం (టి ఆర్ కె ఎస్) రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఏడుకొండల వెంకటేశం**

**నల్గొండ జిల్లా కన్వీనర్ రాధారపు బిక్షపతి, కో కన్వీనర్ గంగాధర వెంకటేశ్వర్లు**

**కొనసాగుతున్న నల్గొండ జిల్లా 33 మండలాల కమిటీలు**



**నల్గొండ నవంబర్ 17 (ప్రజా జ్యోతి ప్రతినిధి):**

నల్గొండ జిల్లా, మునుగోడు మండలం చీకటిమామిడి గ్రామంలో తెలంగాణ రాష్ట్ర కుమ్మరి సంఘం (టి ఆర్ కె ఎస్) ఆధ్వర్యంలో మండలం, గ్రామస్థాయి సమావేశం సోమవారం జరిగింది. ఈ సమావేశంలో సంఘం అభివృద్ధి, సభ్యుల సమస్యలు, ప్రభుత్వ పథకాల అవగాహన వంటి అంశాలపై విస్తృత చర్చ జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర కుమ్మరి సంఘం ఉపాధ్యక్షులు ఏడుకొండల వెంకటేశం, జిల్లా కన్వీనర్ రదరపు బిక్షపతి, జిల్లా కోకన్వీనర్ గంగాధర్ వెంకటేశ్వర్లు, ముఖ్య అతిథిగా హాజరై సంఘ సభ్యులను ఉద్దేశించి మాట్లాడారు. కుమ్మరులు గ్రామస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు ఐక్యతతో ముందుకు సాగాలని అన్నారు. సంప్రదాయ వృత్తుల అభివృద్ధికి సంబంధించిన అంశాలపై తీసుకుంటున్న చర్యలు, కుమ్మరి కుల వృత్తికి మార్కెట్ అవకాశాలు, నూతన సాంకేతికత ప్రయోగాలు తదితర అంశాలపై వారు సభ్యులకు సూచనలు అందించారు. సభలో స్థానిక నాయకులు, సంఘ పదాధికారులు, గ్రామానికి చెందిన కుమ్మరి వృత్తిదారులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. వృత్తి పరిరక్షణతో పాటు యువతలో ఈ వృత్తి పట్ల ఆసక్తి పెంచేలా చర్యలు చేపట్టాలని నిర్ణయం తీసుకున్నారు.

## మునుగోడు మండల కమిటీ ఎన్నిక

తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం (టి ఆర్ కె ఎస్) రాష్ట్ర అధ్యక్షుడు నడికడ జయంత్ రావు, ప్రధాన కార్యదర్శి మల్కాజిగిరి దయానంద్ నాయకత్వంలో, రాష్ట్ర కోశాధికారి అమంచి రాజలింగము, రాష్ట్ర రాజకీయ విభాగం రాష్ట్రా అధ్యక్షులు రాచకొండ క్రిష్ణయ్య, రాష్ట్ర యువత విభాగం రాష్ట్ర అధ్యక్షులు ఎరుకొండ శ్రీనివాస్, విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షులు కంభంపాటి సత్యనారాయణ సూచనలతో



నల్గగొండ జిల్లా, మునుగోడు నియోజకవర్గం, మునుగోడు మండల కమిటీ, చీకటిమామిడి గ్రామ కమిటీ విస్తృత స్థాయి సమావేశం చీకటిమామీడి గ్రామంలో శ్రీశ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ అమ్మవారి దేవాలయం ప్రాంగణంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏడుకొండల వెంకటేశమం, నల్గొండ జిల్లా కన్వీనర్ రాధారపు బిక్షపతి, కో కన్వీనర్ గంగాధరి వెంకటేశ్వర్లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. మునుగోడు మండల నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. మునుగోడు మండల కన్వీనర్ గా పులిపలుపుల గ్రామానికి చెందిన కంభంపాటి భూపాల్, కో కన్వీనర్లుగా చీకటి మామిడి గ్రామానికి చెందిన ఏరుకొండ అంజయ్య, పులిపలుపుల గ్రామానికి చెందిన కంభంపాటి సైదులు, ఊకోండి గ్రామానికి చెందిన బొడ్డుపల్లి మహేష్, పలివెల గ్రామానికి చెందిన కోర్వోలు అశోక్, మునుగోడు గ్రామానికి చెందిన కంభంపాటి అంజయ్య ఎల్ఐసి, కొరటికల్ గ్రామానికి చెందిన బొడ్డుపల్లి నరేష్, మునుగోడు మండల యువత విభాగం కన్వీనర్ గా ఏరుకొండ రవితేజ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.



## మునుగోడు మండలం చీకటిమామిడి గ్రామ శాఖ ఎన్నిక

గౌరవ అధ్యక్షులుగా ఏరుకొండ శ్రీరాములు, అధ్యక్షుడిగా ఏరుకొండ స్వామి, ఉపాధ్యక్షుడిగా ఏరుకొండ రామకృష్ణ, ప్రధాన కార్యదర్శిగా ఏరుకొండ రాజు, కోశాధికారిగా ఏరుకొండ వెంకన్న, కార్యదర్శులుగా ఏరుకొండ స్వామి, ఏరుకొండ శేఖర్, కార్యవర్గ సభ్యులుగా ఏరుకొండ చంద్రమోహన్, ఏరుకొండ హరిబాబు, ఏరుకొండ రాకేష్, ఏరుకొండ విజయ్, గౌరవ సలహాదారులుగా ఏరుకొండ ఇస్తారి, ఏరుకొండ యాదయ్య, ఈ కార్యక్రమాన్ని మునుగోడు నియోజకవర్గ ఇన్చార్జ్ సిలువేరు సత్తయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు తాడూరి చంద్రం, కంభంపాటి సతీష్, ఆరూరి బాల నరసింహా, యువజన విభాగం జిల్లా కన్వీనర్ ఏరుకొండ హరి, తదితరులు హాజరయ్యారు.

# 20న చేనేత కమిషనర్ కార్యాలయం ముందు ధర్నా జయప్రదం చేయండి

**నార్కట్ పల్లి, నవంబర్ 17 ( ప్రజా జ్యోతి ):**



చేనేత కార్మికుల కు తక్షణమే రుణమాఫీ చేయాలని, ఎలాంటి షరతులు లేకుండా చేనేత భరోసా పథకం అమలు చేయాలని, కోరుతూ..నవంబర్ 20న హైదరాబాద్ రాష్ట్ర చేనేత కమిషనర్ కార్యాలయం ముందు జరుగు ధర్నా జయప్రదం చేయాలని తెలంగాణ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గంజి మురళీధర్ పిలుపునిచ్చారు. సోమవారం బ్రాహ్మణ వెల్లంల గ్రామంలోని పద్మశాలి భవనంలో ధర్నా జయప్రదానికై సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మురళీధర్ చేనేత కార్మికులను ఉద్దేశించిమాట్లాడుతూ.. చేనేత కార్మికులకు రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చి సంవత్సరం గడిచిన నేటికీ అమలు కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. చేనేత కార్మికుల సహకార సంఘాల వద్ద పేరుకుపోయిన వస్త్ర నిలువలను ప్రభుత్వం కొనుగోలు చేయాలని, సహకార సంఘాలకు తక్షణమే ఎన్నికలు నిర్వహించి టెస్కో కు పాలకవర్గం ఏర్పాటు చేయాలని, మరణించిన చేనేత కార్మికులకు నేతన్న భీమా నెలల కొద్ది కాలయాపన చేయకుండా తక్షణమే అందజేయాలని డిమాండ్ చేశారు. చేనేత కార్మికులకు 5 లక్షల వరకు ఆరోగ్య భీమా సదుపాయం కల్పించాలని, అర్హులైన చేనేత కార్మికులకు వేస్తున్న జియోట్యాగ్ నిరంతర ప్రక్రియ గా కొనసాగిస్తూ అందరికీ గుర్తింపు కార్డులు ఇవ్వాలని, గతంలో రేషన్ షాపుల ద్వారా జనతా వస్త్రాలు అందించినట్టుగా చేనేత వస్త్రాలైన చీర, దోతి, లుంగీలు అందించాలని, చేనేత కార్మికులకు పెట్టుబడి సాయం కింద రాయితీతో జీరో వడ్డీతో కొత్త రుణాలు ఐదు లక్షల వరకు ఇవ్వాలని కోరుతూ హైదరాబాద్ నాంపల్లి చేనేత కమీషనర్ కార్యాలయం ముందు జరుగు ధర్నాలో కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మండల పద్మశాలి యువజన సంఘం అధ్యక్షుడు చెరుపల్లి రఘుపతి నేత, జిల్లా కార్మిక సంఘం నాయకులు కందగట్ల గణేష్ నేత , పున్న నాగార్జున నేత , చెరుపల్లి రాములు నేత, మిర్యాల నరేందర్ నేత , పెండెం నర్సింహా నేత,గంజి రామచంద్రం నేత , పున్న చంద్రశేఖర్ నేత, మిర్యాల వాసుదేవ్ నేత , నేతచెరుపల్లి వేణు నేత, మిర్యాల గోవర్ధన్ నేత, ఈపూరి వెంకటేష్ నేత ,గోడిశాల సూర్యనారాయణ నేత , ఈపూరి రామయ్య నేత, తదితరులు పాల్గొన్నారు.

# తొట్టెల వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే సునీత.



**ఆలేరు నవంబర్ 17 (ప్రజా జ్యోతి )**

యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండల కేంద్రంలో నమస్తే తెలంగాణ విలేకర్ మనేగల విక్రం కుమార్తె బారసాల తొట్టెల వేడుకల్లో మాజీ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి సోమవారం పాల్గొని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు యాదయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు సుధీర్, బురాన్, ఎగ్గిడి కృష్ణ,లింగం, జంగారెడ్డి ,నరసింహ, వెంకటేష్ ,మల్లయ్య, ప్రశాంత్ ,బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం.

మోత్కూరు నవంబర్ 17 (ప్రజా జ్యోతి) యాదాద్రి భువనగిరి



జిల్లా మోత్కూరు మున్సిపల్ పరిధిలోని బుజిలాపురంలో. నిరుపేద కుటుంబానికి చెందిన కన్నె ఈశ్వరమ్మ, రాత్రి ఆకాల మృతి చెందారు. నిరుపేద కుటుంబమైన ఈశ్వరమ్మ మృతదేహానికి కోక బి. ఆర్. ఫౌండేషన్ చైర్మన్ కోక బిక్షం, పూలమాలలు, నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, ఈశ్వరమ్మ అంత్యక్రియలు నిమిత్తం ఆమె కుటుంబ సభ్యులకు కోక బిక్షం 5000 రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో చింతల చిన్న వెంకట్ రెడ్డి, భూపతి బుచ్చి రాములు, గిరగాని వెంకన్న, ఆకుల చిన్న రవి, పారుపల్లి కృష్ణబాబు, వేముల వెంకన్న చుక్క నరేందర్, ఎం. డి జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.

# గార్లపాటి వెంకటరెడ్డి మృతి బాధాకరం ..బొల్లం మల్లయ్య యాదవ్


**నడిగూడెం, నవంబర్ 17, ప్రజా జ్యోతి**



కరివిరాల గ్రామానికి చెందిన గార్లపాటి వెంకటరెడ్డి మృతి బాధాకరమని కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు.నడిగూడెం మండల కరివిరాల బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు గార్లపాటి.సురేందర్ రెడ్డి గారి తండ్రి వెంకట్ రెడ్డి ఇటీవల మృతి చెందారని తెలుసుకొని వారి కుటుంబ సభ్యులను సోమవారం కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్ల%శీ%.మల్లయ్య యాదవ్ పరామర్శించి ఓదార్చారు.ఈ కార్యక్రమంలో నడిగూడెం మండల అధ్యక్షులు పల్లా.నర్సిరెడ్డి, సీనియర్ నాయకుల అనంతుల ఆంజనేయులు,మాజీ జడ్పీటీసీ మార్తి ఉపేందర్ అనంతగిరి మండల పార్టీ అధ్యక్షులు నల్లా భూపాల్ రెడ్డి నాయకులు పాల్గొన్నారు.

# రెండో రోజుకు చేరిన కోటమైసమ్మ బ్రహ్మోత్సవాలు

నిడమనూరు, నవంబర్ 17(ప్రజాజ్యోతి):మండలంలోని ఇండ్లకోటయ్యగూడెం గ్రామంలో సోమవారం కోటమైసమ్మ అమ్మవారి బ్రహ్మోత్సవాలు రెండోవరోజుకు చేరినట్లు ఈవో నవీన్ కుమార్ తెలిపారు.అనంతరం ఆయన మాట్లాడుతూ కోటమైసమ్మ అమ్మవారి ఆలయంలో బ్రహ్మోత్సవాలు మంగళవారంతో బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగనున్నట్లు ఆలయ చైర్మన్ ఆంజనేయులు, ఈవో నవీన్ కుమార్ తెలిపారు. బ్రహ్మోత్సవాలలో భాగంగా సోమవారం బలిహరణ,కుంభ నైవేద్యం సమర్పణ.అదేవిధంగా 18న అమ్మవారికి బోనాలు ,దీపోత్సవం కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు భక్తులు బ్రహ్మోత్సవాలలో పాల్గొని పేర్కొన్నారు



# నూనెగూడెం గ్రామాభివృద్ధికై నిధులు మంజూరు చేయాలి

## – సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మద్దెపురం రాజు

**గుండాల నవంబర్ 17 (ప్రజా జ్యోతి) :**

ఆలేరు అసెంబ్లీ నియోజకవర్గంలోనే అత్యంత వెనుకబడిన నూనెగూడెం గ్రామాభివృద్ధికై ప్రతియేటా కోటి రూపాయల చొప్పున కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక నిధులు కేటాయించాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మద్దెపురం రాజు డిమాండ్ చేశారు.సిపిఎం జిల్లా కమిటీ పిలుపు మేరకు గుండాల మండలం నూనెగూడెం గ్రామంలో గ్రామీణ కుటుంబ సర్వే కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన వారందరికీ వృద్ధాప్య,వికలాంగులు,వితంతువులు,కల్లుగీత కార్మికులకు ఆసరా పిఛన్లు,రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు.ప్రస్తుతం ఇందిరమ్మ ఇండ్లు గ్రామసభలో ఎంపిక చేయకుండా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకే ఇస్తున్నారని విమర్శించారు.గ్రామ పంచాయతీ ఏర్పడి 50 సంవత్సరాలు దాటినా పాలకులు చెప్పుకోదగ్గ అభివృద్ధి చేయలేకపోయారని ఆరోపించారు.గ్రామ మహిళలు కనీసం ఉచిత బస్సు సౌఖర్యానికి నోచుకోలేకపోయారని ఆవేదన వ్యక్తం చేశారు.డెబ్బై ఏండ్ల పాలనలో వరుసగా ఏర్పడ్డ ప్రభుత్వాలు గ్రామంలో సాగునీటి కాలువలు పూర్తి కాలేదు.ఫ్లోరిన్ రహిత త్రాగునీటికై కృష్ణా జలాలకు ప్రత్యేక వాటర్ ట్యాంక్, పాఠశాలలో సరైన తరగతి గదులు,అంగన్వాడీ, కమ్యూనిటీ భవనములు నిర్మించలేదు.గ్రామాభివృద్ధికై స్థానిక ఎమ్మెల్యే,పార్లమెంట్ సభ్యులు ప్రతియేటా రూ. కోటి రూపాయలు కేటాయించి రాష్ట్ర,కేంద్ర ప్రభుత్వాలు తమ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని డిమాండ్ చేశారు.అన్ని రంగాల్లో మరింత అభివృద్ధికి చొరవ చూపించాలని గ్రామ ప్రజల తరపున మద్దెపురం రాజు కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ కార్యదర్శి తూనం సైదులు,పుల్లయ్య,మల్లయ్య,దుర్గమ్మ పాల్గొన్నారు.



# మంత్రి ఉత్తమ్ దంపతుల పర్యటన విజయవంతం చేయండి : భూత్కూరి వెంకటరెడ్డి.

నడిగూడెం ,నవంబర్ 17 ,ప్రజా జ్యోతి



నేడు నడిగూడెం మండలంలో జరిగే ఉత్తమ్ దంపతుల పర్యటనను విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బూత్కూరి వెంకటరెడ్డి నాయకులకు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. సోమవారం నడిగూడెం మండల కేంద్రంలో పాత్రికేయులతో మాట్లాడుతూ నడిగూడెంలో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనంను ప్రారంభించేందుకు నేడు మధ్యాహ్నం 12 గంటలకు రాష్ట్ర పౌరసరఫరాల, ఇరిగేషన్ శాఖ మాత్యులు నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి,ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి లు విచ్చేయుచున్నారని పార్టీ బాధ్యులు, నాయకులు,కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని గ్రామ పంచాయతీ నూతన భవన ప్రారంభోత్సవ కార్యక్రమంను విజయవంతం చేయాలని కోరారు.

# కార్తీక మాసం చివరి సోమవారం దేవాలయాలకు పోటెత్తిన భక్తజనం





కోదాడ టౌన్, నవంబర్ 17 (ప్రజా జ్యోతి):

? కార్తీక మాసం చివరి సోమవారం కావడంతో కోదాడ పట్టణంలోని దేవాలయాలకు భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. పట్టణంలోని వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయం, రామాలయం, అయ్యప్ప స్వామి దేవాలయం, రంగన్న స్వామి దేవాలయాలు భక్తులతో కిక్కిరిసి పోయాయి. భక్తులు పెద్ద ఎత్తున ఆలయానికి తరలివచ్చి శివుడికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. మహిళలు జ్యోతులు వెలిగించి, దీపారాధన చేసి, తమ మొక్కులు చెల్లించుకున్నారు. ఆధ్యాత్మిక వాతావరణం నెలకొన్న ఆలయంలో దేవాలయ కమిటీ వారు భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.



# భూచట్టం ఉంది..మీకు పనికివస్తుంది

## భూమి హక్కుల పరీక్షలు

### చేయించుకోవాలి

### రైతులకు చట్టాలపై అవగాహన అవసరం : భూమి సునీల్

తుంగతుర్తి, నవంబర్ 17,(ప్రజా జ్యోతి):





వ్యవసాయం చేసే ప్రతి రైతు సాగు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని భూ చట్టాల నిపుణుడు, తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ కమిషన్ సభ్యుడు భూమి సునీల్ అన్నారు. లిఫ్స్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో చేపట్టిన తెలంగాణ సాగు న్యాయ యాత్ర లో భాగంగా సోమవారం తుంగతుర్తి మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో భూమి సునీల్ పాల్గొని మాట్లాడుతూ...దళారీ వ్యవస్థ పూర్తిగా నిర్మూలించబడినప్పుడే నిజమైన సాగు న్యాయం సాధ్యమవుతుందని తెలిపారు. రైతులు ఎదుర్కొంటున్న భూ సమస్యలు, నాణ్యతలేని విత్తనాలు, ఎరువుల మోసాలు, మార్కెట్లో అన్యాయం, పంటల బీమా వంటి కీలక అంశాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాల్సిన అవసరం ఉందన్నారు. ప్రపంచంలో పలు దేశాల్లో భూ చట్టాలను సమర్థంగా వినియోగిస్తూ రైతులు లబ్ధి పొందుతున్నారని, అలాంటి అవగాహన మన రైతులకు ఉండాలని సూచించారు. ప్రస్తుతం దేశంలో 200కుపైగా భూ చట్టాలు ఉన్నాయనీ, అవన్నీ రైతులకు ఉపయోగపడేలా అవగాహన కల్పించడమే ఈ యాత్ర లక్ష్యమని పేర్కొన్నారు.ఈ సమావేశంలో పాల్గొన్న రైతులకు ప్రతి ఒక్కరు తలా పదిమందికి ఈ విషయాలను తెలియజేయాలన్న పిలుపునిచ్చారు. భూమి ఉండి పాసుపుస్తకం లేకపోయినా, ఇతర ఏ భూ సమస్య ఉన్న ప్రభుత్వ నిర్దేశించిన నమూనాలో మీసేవ కేంద్రాల ద్వారా చేసుకోవచ్చని తెలిపారు.ఇది దేశంలోనే తొలిసారిగా సాగు చట్టాలపై రైతులలో లోతైన అవగాహన కల్పించేందుకు చేపట్టిన అధ్యయన యాత్రగా గుర్తించారు. అంతేకాకుండా, వినూత్న పంటల వైపు దృష్టి సారించాలని, అధికంగా ఎరువుల వాడకం వల్ల ప్రజలు అనారోగ్యానికి లోనవుతున్నారని హెచ్చరించారు. రైతులు పలు సమస్యలను తెరపైకి తెచ్చారు. భూమికి పట్టా ఉన్నప్పటికీ ఆక్రమణల పాలవడం, రిజిస్ట్రేషన్‌కు మ్యాప్ అవసరమవడం, భూ వివాదాల వంటి అంశాలను ప్రస్తావించగా ఈ సమస్యలను భూ చట్టాల ఆధారంగా పరిష్కరించవచ్చని వివరించారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ దయానందం,లిఫ్స్ సంస్థ ప్రతినిధులు, అడ్వకేట్లు జీవన్,రవి, అభిలాష్, సందీప్, దాయం కరుణాకర్ రెడ్డి, కేతిరెడ్డి కరుణాకర్ రెడ్డి,ఏడిఏ రమేష్ బాబు, డిప్యూటీ తహసిల్దార్ యాదగిరి, ఆర్ ఐ లు రవీందర్ రెడ్డి, శ్రీనివాస్ ఏఈఓ లు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# చలి తీవ్రతో వచ్చే ఆరోగ్య సమస్యల .. పట్లా జాగ్రత్తగా ఉండాలి

డాక్టర్ సుభాష్ కుమార్ (ఎండి జనరల్ ఫిజియన్)

హోలియా,నవంబర్17(ప్రజా జ్యోతి)



చలి వాతావరణం వలన రోగ నిరోధక శక్తిని బలహీనపరుస్తూ, వైరస్ లు,న్యూమోనియా ఇతర శ్వాస కోస సమస్యలకు గురవుతారని డాక్టర్ సుభాష్ కుమార్ అన్నారు.సోమవారం. ప్రజా జ్యోతి తో ఆయన మాట్లాడుతూ చలికాలంలో ఆస్తమా జలుబు దగ్గు తుమ్ములు ఆయాసం పిల్లికూతలు సి ఓ పి డి లక్షణాలు తీవ్ర తరమౌతాయని తెలిపారు.రక్తనాళాలు కుచించుకోవడం వలన గుండె సమస్యలు సంభవించవచ్చని పేర్కొన్నారు.తీవ్ర చలి కారణంగా అనేక రకాల ఆరోగ్య సమస్యలు వస్తాయని,శరీర ఉష్ణోగ్రత పడిపోవడం,చర్మపు లోపలి కణజాలం గడ్డ కట్టడం వంటి సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని చెప్పారు.చలికాలం కారణంగా రోగ నిరోధక శక్తి బలహీన పడుతుందని వైరస్ లు సులభంగా వ్యాపిస్తాయని అన్నారు.చలి నేపథ్యంలో పిల్లలు వృద్ధులు ఎక్కువ సమస్యలు ఎదుర్కొంటారన్నారు.గర్భిణీ స్త్రీలు, బాలింతలు,శిశువులు,ఐదు సంవత్సరాల వయస్సు ఉన్న పిల్లలు చలిలో బయట తిరగకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. శరీరాన్ని వెచ్చగా ఉంచటానికి వెచ్చని దుస్తులు ధరించాలని,గోరువెచ్చని నీరు త్రాగాలని చెప్పారు.వైరస్ వ్యాప్తిని నివారించడానికి చేతులకు గ్లౌజులు,పాదాలకు సాక్స్ ధరించాలని,చేతులు శుభ్రంగా ఉంచుకోవాలి తెలిపారు.ఉబ్బసం, శ్వాస కోస సమస్యలు ఉన్నవారు ఇన్హైజర్ ను ఉంచుకోవాలని బహిరంగ ప్రదేశాలలో తిరిగేటప్పుడు ముసుగు ధరించి జాగ్రత్తగా ఉండాలని చలికాలం పోయేవరకు తగు జాగ్రత్తలతో ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని పేర్కొన్నారు.

# పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలి

కోదాడ టౌన్, నవంబర్ 17 (ప్రజా జ్యోతి):

రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు అందించాల్సిన ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయకుండా విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతుందని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పిడిఎస్యు) రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలబోయిన కిరణ్ కుమార్, జిల్లా అధ్యక్షులు పుల్లూరి సింహాద్రి అన్నారు. కోదాడ పట్టణంలోని లాల్ బంగ్లాలో సోమవారం జరిగిన పిడిఎస్యు కోదాడ డివిజన్ 23వ మహాసభలో నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థులు అందించాల్సిన 8200 కోట్లు ఫీజు రీఎంబర్స్మెంట్ విడుదల చేయకపోవడం మూలంగా విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే విద్యార్థులకు రావలసినటువంటి పెండింగ్ ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్ షిప్స్ ను వెంటనే విడుదల చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. డివిజన్ నూతన అధ్యక్షులుగా ఉమేష్, ప్రధాన కార్యదర్శిగా పులి రాజు, ఉపాధ్యక్షులు శ్రీమంత్, సహాయ కార్యదర్శి వేణు, కోశాధికారి లక్ష్మణ్, సభ్యులుగా సాయి, వీరబాబు, విష్ణు, సాయి చరణ్, సిద్ధార్థ, మణి, ధనుష్, చరణ్ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అనంతరం ఎన్నికైన సభ్యులతో పిడిఎస్యు డివిజన్ ఇంచార్జి డి రవి ప్రమాణస్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో అరుణోదయ జిల్లా అధ్యక్షులు ఉదయగిరి, ఐఎఫ్టియు నాయకులు శ్రీను, భరత్, ఉదయ్, సాయి, ప్రతినిధులు పాల్గొన్నారు.



# ఆదిత్య స్కూల్ నందు జరిగిన బాలల దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న కోదాడ ఎంఈఓ, ఎస్ఐ.







**కోదాడ టౌన్, నవంబర్ 17 (ప్రజా జ్యోతి):**

కోదాడ పట్టణంలో ఉన్న ఆదిత్య స్కూల్ నందు బాలల దినోత్సవ వేడుకలను స్కూల్ కరస్పాండెంట్ కొండపల్లి హైందవి ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల విద్యాధికారి సలీం షరీఫ్ మరియు కోదాడ టౌన్ ఎస్సై సుదీర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆదిత్య స్కూల్ నందు విద్యార్థుల వేషధారణ చాలా అద్భుతంగా అలరించాయని వివిధ వృత్తులకు సంబధించిన వారి వేషధారణలు విద్యార్థుల చేత వేయించడం చాలా బాగుందని దానిలో భాగంగానే దుస్తులను కుట్టే దర్జీ వేషధారణ మరియు వివిధ రంగాలకు చెందిన పోలీస్ , ఆర్మీ, వేషధారణలు విద్యార్థుల చేత వేయించి సామాజిక చేతి వృత్తుల ప్రతిభను విద్యార్థులకు చూపించడం వారి విధివిధానాలను జీవనశైలిని చూపించడం ద్వారా విద్యార్థులకు వారిపై అపారమైన గౌరవం పెరుగుతుందని ఈ సందర్భంగా తెలిపారు.

# ఓటు చోరీతో ఎన్ డి ఏ అధికారంలోకి వస్తుంది




**హాలియా,నవంబర్17(ప్రజా జ్యోతి) :**

ఎన్ డి ఏ అధికారంలోకి రావడానికి అనేక రకాలుగా ఓట్లు తొలగించి చోరీకి పాల్పడుతుందని నాగార్జున సాగర్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు మల్ రెడ్డి భానుచందర్ రెడ్డి ధ్వజమెత్తారు. సోమవారం హైదరాబాద్ గాంధీ భవన్ లో ఓట్ చోరీకి వ్యతిరేకంగా తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు జక్కిడి శివ చరణ్ రెడ్డి ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమానికి నాగార్జునసాగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి పిలుపుమేరకు నిరసన కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేశారు.ఈ సందర్భంగా భానుచందర్ రెడ్డి మాట్లాడుతూ ఎలక్షన్ కమిషన్ కేంద్ర ప్రభుత్వానికి అనుకూలంగా పనిచేస్తుందని మండిపడ్డారు.ఎన్నికల సంఘం దీనిపై దృష్టి పెట్టకపోవడం దారుణం అన్నారు.యూత్ కాంగ్రెస్ సైనికులుగా మారి ప్రజాస్వామ్యాన్ని కాపాడటానికి శక్తి వంచన లేకుండా పనిచేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ అయితగోని మధు,త్రిపురారం మండలం యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు గుండెబోయిన వేణు గౌడ్, నల్లగొండ జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ మద్దాల భాను,అనుముల మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ పోలే మధు పాల్గొన్నారు.

# ఈ ఎల్ వి భాస్కర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో...ముగ్గురు పేద దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు సహాయం

**రెండు నెలలకు సరిపడా మందుల పంపిణీ**

**సంస్థాన్ నారాయణపురం,**

నవంబర్ 17, (ప్రజాజ్యోతి) : ఆర్థికంగా వెనుకబడిన పేద దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు ఈ ఎల్ వి భాస్కర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సంస్థాన్ నారాయణపురం మండలంలోని ముగ్గురికి రెండు నెలలకు సరిపడా మందులను పంపిణీ చేశారు. సోమవారం



ఈ ఎల్ వి ఫౌండేషన్ సభ్యులు సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని కీళ్ల వ్యాధికి గురై పనులు చేసుకోలేని పరిస్థితిలో ఉన్న కడారి లక్ష్మమ్మకు మందులను పంపిణీ చేశారు. మండలంలోని చిల్లాపురం గ్రామానికి చెందిన కావలి మధు కండరాల బలహీనత తో బాధపడుతున్నాడు. అలాగే లచ్చమ్మ గూడెం గ్రామానికి చెందిన వరికుప్పల రవి కాలికి గాయం వలన కాలును తీసివేశారు. దీనితో అతను పని చేసుకోలేని పరిస్థితులు



ఉన్నాడు. దీర్ఘకాలిక వ్యాధి బారిన పడిన ఈ ముగ్గురి ఆర్థిక పరిస్థితి సరిగా లేకపోవడంతో ఈఎల్వి భాస్కర్ ఫౌండేషన్ చైర్మన్ భాస్కర్, డైరెక్టర్ అశోక్ లు బాధితులకు రెండు నెలలకు సరిపడా మందులను ఫౌండేషన్ సభ్యుల ద్వారా సోమవారం అందజేశారు. ఈ కార్యక్రమాలలో ఫౌండేషన్ సభ్యులు, పాల్గొన్నారు.

# మిర్యాలగూడను రోల్ మోడల్ చేస్తా


**మంత్రులు ప్రభుత్వ సహకారంతో**

**సామాజిక సేవే ధ్యేయంగా పనిచేస్తా**

**- ఎమ్మెల్యే బి ఎల్ ఆర్**

**మిర్యాలగూడ, నవంబర్ 17,( ప్రజాజ్యోతి ): ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం మంత్రులు ప్రభుత్వ సహకారం**

తో మిర్యాలగూడను రాష్ట్రానికి రోల్ మోడల్ గా తీర్చిదిద్దుతానని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్) అన్నారు. సోమవారం పట్టణంలో సుమారు 180 కోట్ల వ్యయంతో చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాలను మంత్రులుఎన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి లు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశాలలో ఎమ్మెల్యే మాట్లాడుతూ సామాజిక సేవతో గుర్తింపు పొందిన తనను, ప్రజలు ఆశీర్వదించి ఎమ్మెల్యేగా గెలిపించారని, ప్రజలకు నాపై ఉన్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానన్నారు. గత పాలకులు కేవలం మాటలకే పరిమితమయ్యారని, అభివృద్ధిని కాగితాల్లో మాత్రమే చూపించారని, కానీ తాను ఆచరణలో చేసి చూపిస్తానన్నారు. ఎన్నో ఏళ్లుగా ప్రమాదాలకు నిలయంగా మారిన బైపాస్ రోడ్లో ఫ్లైఓవర్ నిర్మాణాలను పూర్తి చేస్తానన్నారు. ఆయకట్టు రైతులకు సాగునీరు అందేలా కృషి చేయడంతో పాటు, పెండింగ్ లో ఉన్న ఎత్తిపోతల పథకాలు, ఫీడర్ ఛానల్ నిర్మాణాలను సకాలంలో పూర్తి చేసి ఆయకట్టు చివరి ఎకరానికి సాగునీరు అందిస్తా మన్నారు. పట్టణాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దేందుకు అధికారులు సిబ్బంది సహకారంతో కృషి చేస్తానన్నారు. ముఖ్యంగా విద్య వైద్య సదుపాయాలు పేద ప్రజలకు అందేలా నిరంతరం పర్యవేక్షిస్తానన్నారు. తను సంపాదన కోసం రాజకీయాల్లోకి రాలేదని, చివరి శ్వాస ఉన్నంతవరకు ప్రజా సేవ కోసమే పనిచేస్తానని ఉద్ఘాటించారు. అభివృద్ధి లో మంత్రులు, ఎంపి రఘువీర్, ఎమ్మెల్సీ శంకర్ నాయక్ సహాయ సహకారాలు అందించాలని నియోజకవర్గం ప్రజల తరపున కోరారు. ఇప్పటికే వందల కోట్ల రూపాయలు కేటాయించిన మంత్రులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి, గాయం ఉపేందర్ రెడ్డి, చిలుకూరి బాలకృష్ణ, దేశిడి శేఖర్ రెడ్డి, గోదాల జానకి రామ్ రెడ్డి, బెజ్జం సాయి,




పాతూరి శరత్, జావిద్, క్రికెటర్ జానీ తదితరులు పాల్గొన్నారు.



# చింతకుంట్ల గ్రామంలో శోకం

**మాజీ సర్పంచ్ పంది రుద్రమ్మ శ్రీను కన్నుమూత**

**కొండ మల్లేపల్లి,నవంబర్ 17, (ప్రజా జ్యోతి):**

కొండామల్లేపల్లి మండల పరిధిలోని చింతకుంట్ల గ్రామపంచాయతీకి చెందిన మాజీ సర్పంచ్ పంది రుద్రమ్మ శ్రీను (శ్రీను) మరణం గ్రామంలో తీవ్ర విషాదాన్ని నింపింది. గత కొద్ది రోజులుగా ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న ఆయనను కుటుంబ సభ్యులు హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రిలో చేరించారు. చికిత్స పొందుతూ సోమవారం తుదిశ్వాస విడిచారు.సామాజిక న్యాయం, అంబేద్కర్ సిద్ధాంతాల పట్ల ఆయనకున్న అనుబంధం విశేషం.దళిత దండోరా ఉద్యమ నేత, జాతి పక్షాన అలుపెరుగని పోరాట యోధుడు, యువతకు ఉద్యమంలో ఎంతో ధైర్యం చెప్పిన ధైర్యశాలి, గ్రామంలో మరియు మండలంలో మాదిగ మహానాడు నాయకుడిగా, అలాగే కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకునిగా ప్రజలకు సేవలు అందించారు. పేదల హక్కుల కోసం, వంచిత వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన కృషి ప్రత్యేకంగా నిలిచిపోయింది.మాజీ సర్పంచ్‌గా పనిచేసిన కాలంలో గ్రామ అభివృద్ధి, సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడు ముందుండిన ప్రజానాయకుడిగా శ్రీను పేరుగాంచారు. ఆయన మరణం చింతకుంట్ల గ్రామానికి, మాదిగ మహానాడుకు, కాంగ్రెస్ నాయకులకు పెద్ద లోటు అని స్థానికులు పేర్కొన్నారు.



# బక్కయ్యగూడెం రేషన్ షాప్‌లో నాసిరక సన్న బియ్యం కలకలం

## లబ్ధిదారుల్లో ఆందోళన – డీలర్ వ్యవహారంపై అసంతృప్తి

**నేరేడుచర్ల నవంబర్ 17 (ప్రజా జ్యోతి)**

తెలంగాణ ప్రభుత్వం సన్నబియ్యం సరఫరా కార్యక్రమంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా రేషన్ షాపుల ద్వారా అందిస్తున్న బియ్యం నాణ్యతపై కొత్తగా చర్చ మొదలైంది. బక్కయ్య గూడెం గ్రామంలోని రేషన్ షాప్‌లో నవంబర్ నెల సన్నబియ్యం పంపిణీ సమయంలో నాసిరకం బియ్యం బయటపడింది. బియ్యం తీసుకోవడానికి వచ్చిన ఒక లబ్ధిదారు, సంచిని తెరిచి చూడగా అందులో పురుగులు, బియ్యపు ఉండలు, బూజు చిహ్నాలు కనిపించాయి.వెంటనే ఆయన డీలర్‌కు సమస్యను తెలియజేయగా,మొదట్లో మార్పిడి చేయడానికి నిరాకరించాడని లబ్ధిదారు తెలిపారు.తరువాత లబ్ధిదారు నాణ్యతపై ఆందోళన వ్యక్తం చేయడంతో, మరో సంచిని తెరిచి పరిశీలించి బియ్యాన్ని మార్చి సరఫరా చేశారు.రేషన్ వ్యవస్థపై ప్రజల్లో నమ్మకం దెబ్బతినకుండా అధికారులు అత్యవసరంగా నాణ్యత తనిఖీలు చేపట్టి, నాసిరకం స్టాక్‌ను నిలిపివేయాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు.

**డీలర్ వివరణ ప్రకారం:**

ఈ స్టాక్ నవంబర్ నెలలోనే వచ్చిందని మధ్య మధ్యలో ఇలాంటి సంచులు దర్శనం ఇస్తున్నాయని. మేమం చేయలేం అని సమాధానం ఇచ్చారు.



# శానిటేషన్ పేషంట్ కేర్ కాంట్రాక్టు ఉద్యోగాల పేరుతో ఘరానా మోసం

**కార్మికుల నుండి 'కోటి' వసూలు**

**'వెట్టిచాకిరి' చేయిస్తున్న కాంట్రాక్ట్ నిర్వహకులు!**

**?70 మంది శానిటేషన్ ఉద్యోగుల నుంచి లక్షల్లో వసూళ్లు..**

**రామాలయం సాక్షిగా లక్షయాభై వేలు వసూలు..!**

**పేదల సొమ్ముతో ప్లాట్ కొన్న సూపర్ వైజర్**

**బెదిరింపులకు అధికార పార్టీ నాయకుల పేర్లు**

**నల్గొండ నవంబర్ 17(ప్రజా జ్యోతి)**




నల్గొండ ప్రభుత్వ ఆసుపత్రిలో కాంట్రాక్ట్ ఉద్యోగాల పేరుతో సాగుతున్న ఘరానా మోసం బట్టబయలైంది. శానిటేషన్ కాంట్రాక్టు దక్కించుకున్న 'ఏ వన్ ఏజెన్సీ' నిర్వాహకులు, వారి సూపర్వైజర్ల అరాచకాలు, బడుగు ఉద్యోగులను దోచుకున్న తీరు 'మంత్రి' కి తెలిసిందని దీంతో తీవ్ర స్థాయిలో మండిపడ్డారని.ఈ దందా వెనుక ఉన్న అసలు వ్యక్తులు ఎవరో నాకు తెలియాలి అంటూ తన ముఖ్య అనుచరులకు బాధ్యత అప్పగించినట్లు ఆసుపత్రి వర్గాల్లో జోరుగా చర్చించుకుంటున్నారు.

**లక్షల్లో వసూళ్లు.. దొరికినంతా దోపిడీ**

నల్గొండ ప్రభుత్వ ఆసుపత్రిలో శానిటేషన్, పేషెంట్ కేర్, సెక్యూరిటీ విభాగాలలో మొత్తం 70 మంది కాంట్రాక్ట్ ఉద్యోగులను నియమించిన ఏ వన్ ఏజెన్సీ నిర్వాహకులు, సూపర్ వైజర్లు.. ఉద్యోగాల పేరు చెప్పి బరితెగించారు. ఏ1ఏజెన్సీ లో పనిచేసే సూపరవైజర్ లే కార్మికుల మధ్య దాళారులుగా ఒక్కొక్క ఉద్యోగి నుంచి అక్షరాలా 'లక్ష నుంచి లక్షన్నర రూపాయలు' వసూలు చేశారనే ఆరోపణలు వెల్లువేత్తుతున్నాయి. మొత్తం కలిపితే ఈ దోపిడీ 'కోటి' రూపాయలు దాటినట్లు విశ్వసనీయ సమాచారం. వసూలు చేసిన కోటి రూపాయలలో ప్రధాన సూపర్వైజర్లలో ఒకరు ఏకంగా పద్దెనిమిది లక్షల రూపాయలు పెట్టి 'ప్లాట్' కొనుగోలు చేసినట్లు బాధితులు ఆరోపిస్తున్నారు.

# ప్రజాస్వామ్య పరిరక్షణ సీపీఐ ధ్యేయం : పల్లె శేఖర్ రెడ్డి



**చౌటుప్పల్ నవంబర్ 17 ( ప్రజా జ్యోతి )**

ప్రజాస్వామ్యం పరిరక్షణ కోసం కమ్యూనిస్టు పార్టీ ఎన్నో త్యాగాలు చేసిన విషయాన్ని ప్రజలకు తెలియజేయడమే ఈ బస్సు జాతా లక్ష్యమని ఆ పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా కార్యవర్గ సభ్యుడు పల్లె శేఖర్ రెడ్డి అన్నారు.సోమవారం చౌటుప్పల్ పట్టణంలో సీపీఐ వందేళ్ల ప్రచార బస్సు జాతా కరపత్రాలను పార్టీ నాయకులతో కలిసి పల్లె శేఖర్ రెడ్డి ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మిక%-%రైతు ఉద్యమాల్లోసీపీఐ పార్టీ పోరాటాలు ప్రజల జీవితాలను మారుస్తూ వచ్చాయని గుర్తు చేశారుగద్వాల నుండి ప్రారంభమైన ఈ ప్రచార బస్సు జాతాకు ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం నాయకత్వం వహిస్తున్నారని, ఈ నెల 26న ఖమ్మంలో జరిగే మహాసభతో జాతా ముగుస్తుందన్నారు. ఈ సభలో 45 దేశాల ప్రతినిధులు పాల్గొనబోతున్నట్లు వెల్లడించారు.ఫ్లోరైడ్, మూసి కాలుష్యం, పరిశ్రమల రసాయనాల వల్ల ఈ ప్రాంతం తీవ్ర ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంటోందని అన్నారు. పుట్టిన శిశువు నుంచి పెద్దల వరకు ప్రజలు ఎన్నో వ్యాధులతో బాధపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.సాగు, త్రాగునీటి కోసం పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేయించాలని డిమాండ్ చేస్తూ గతంలో సీపీఐ మూడు దఫాల్లో పాదయాత్రలు నిర్వహించిందని గుర్తుచేశారు.ఈ నెల 19న చౌటుప్పల్ పట్టణంలో జరగనున్న బస్సు జాతా బహిరంగ సభను విజయవంతం చేయాలని ప్రజలను కోరారు. భవిష్యత్తులో వామపక్ష ఐక్యత అత్యంత అవసరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ పట్టణ కార్యదర్శి పగిళ్ల మోహన్ రెడ్డి, ఉడుత రామలింగం, పిల్లి శంకర్, కొండూరు విప్లవ్, బద్దుల సుధాకర్, టంగుటూరి రాములు, రండి నరసింహ, నీళ్ల బిక్షపతి తదితరులు పాల్గొన్నారు

# ఫోటో జర్నలిస్ట్ నాగేశ్వర రావుకు జాతీయ పురస్కారం

**మిర్యాలగూడ, నవంబర్ 17,( ప్రజాజ్యోతి ):**

జాతీయ పత్రికా దినోత్సవం సందర్భంగా నల్లగొండ జిల్లా మిర్యాలగూడకు చెందిన సీనియర్ ఫోటో జర్నలిస్ట్ పుట్టా నాగేశ్వరరావు సోమవారం నేషనల్ జర్నలిస్ట్ వెల్ఫేర్ బోర్డు (ఒడిశా) జాతీయస్థాయి పురస్కారంఅందుకున్నారు. జాతీయస్థాయిలో వివిధ విభాగాలకు చెందిన 35 మంది సీనియర్ జర్నలిస్టులకు జాతీయ పత్రికా దినోత్సవం సందర్భంగా భువనేశ్వర్ లో జ్ఞాపికలు అందించి సత్కరించారు. తెలంగాణ రాష్ట్రం నుంచి సీనియర్ ఫోటో జర్నలిస్ట్ (ప్రెస్ ఫోటోగ్రాఫర్) నాగేశ్వరరావుకు జ్ఞాపిక అందచేసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఒడిస్సా మానవహక్కుల కమిషన్ ఛైర్మన్ జస్టిస్ శత్రుఘ్న పూజారి,ఒడిస్సాసమాచార పౌర సంబంధాల అధికారి హేమంత్ శర్మ, నేషనల్ జర్నలిస్ట్ వెల్ఫేర్ బోర్డు జాతీయ అధ్యక్ష కార్యదర్శులుపాల్గొన్నారు. ఫోటో జర్నలిస్ట్ నాగేశ్వరరావు జాతీయ పురస్కారం అందుకున్న సందర్భంగామిర్యాలగూడ జర్నలిస్టులు, సీనియర్ నేత కుందూరు జానారెడ్డి పలువురుప్రజా ప్రతినిధులు హర్షం వ్యక్తం చేసి అభినందనలు తెలిపారు.



# దళారులను నమ్మి మోసపోవద్దు...: నిడమానూరు మార్కెట్ చైర్మన్ అంకతిసత్యం

## –ఇండ్లకోటయ్యగూడెంలో ధాన్యం కొనుగోలు ప్రారంభం

**నిడమానూరు, నవంబర్ 17(ప్రజాజ్యోతి):**

మండలంలోని ఇండ్లకోటయ్యగూడెం గ్రామంలో ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సోమవారం నిడమనూరు మార్కెట్ చైర్మన్ అంకతిసత్యం ప్రారంభించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం కల్పించే మద్దతు ధర పొందాలన్నారు .వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలన్ని దేశంలో ఎక్కడా లేని








విధంగా తెలంగాణ రాష్ట్రంలో మన కాంగ్రెస్ ప్రభుత్వం రైతులు పండించిన ధాన్యపు ప్రతి గింజను కొనుగోలు చేస్తుందని తెలియజేశారు.అదేవిధంగా తెలంగాణ ప్రభుత్వం రైతులకు ఎటువంటి ఇబ్బంది కలుగకూడదని రైతు పండించిన ప్రతి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని ఖరీఫ్ పంటను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందన్నారు.రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దని రైతులు దళారులకు తక్కువ ధరకు అమ్ముకుని నష్టపోకూడదని రైతులు తాలు,పొల్లు లేకుండా దాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువస్తే ప్రభుత్వ మద్దతు ధర ..ఏ1ధర 2389,బి రకం ధర 2369లు పొందాలని పేర్కొన్నారు.అనంతరం పులి తిరుపతయ్య కు సిఎం రిలీఫ్ ఫండ్ కింద రూ.20వేల చెక్కను లబ్ధిదారుడికి అందించారు.ఈ కార్యక్రమంలో తహశీల్దార్ జంగాల కృష్ణయ్య,నిడమానూరు కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ జెడ్పీటిసి నందికొండ రామేశ్వరి మట్టా రెడ్డి, పిసిసి డెలికేట్ ముంగి శివ మారయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అంకతి వెంకటరమణ,కోండా శ్రీనివాస్ రెడ్డి , ఏవో ముని కృష్ణ, ఏపిఎం నరసింహ,సిసి తంగమని ఏఈవోఅనిల్, మాజీ సర్పంచ్ లపోరం అధ్యక్షుడు పోలే డేవిడ్,మేరెడ్డి వెంకట్ రమణ,ఐకేపీ సిబ్బంది,గ్రామ సంఘ బంధం కమిటీ,పలువురు కాంగ్రెస్ పార్టీనాయకులు, కార్యకర్తలు ,గ్రామప్రజలు,తదితరులు,పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాలు ఆకస్మికతనికి

**రైతుల అకౌంట్ లో 48 గంటల్లో ధాన్యం డబ్బులు జమచేయాలి**

**జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**

సూర్యాపేట జిల్లా ప్రతినిధి నవంబర్ 17(ప్రజాజ్యోతి):సోమవారం పిల్లలమర్రి పి ఏ సి ఎస్ ఆధ్వర్యంలో గాంధీనగర్,యర్కారం లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను అలాగే ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బాలెంల-1 కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసి తేమ శాతంను తేమ కొలిచే యంత్రం ద్వారా పరిశీలించారు.కొనుగోలు కేంద్రాల్లో సీరియల్ రిజిస్టర్ ను తనిఖీ చేసి తేమ శాతం 17 వచ్చిన ధాన్యం సీరియల్ ప్రకారం ధాన్యం కాంటా వేసి మిల్లులకు తరలించాలని వెంటనే ట్రక్ షీట్,ట్యాబ్ ఎంట్రీ చేసి రైతులకు డబ్బులు జమ చేసేలా చూడాలని అధికారులకు సూచించారు.సరైన తేమ శాతం వచ్చినా ధాన్యం కాంటా విషయం లో జాప్యం చేస్తే నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.రైతులు ధాన్యమును సరైన తేమ శాతం వచ్చేంతవరకు ఆరబెట్టాలని అలాగే ధాన్యములో మట్టి, తాలు, దుమ్ము, గడ్డి లేకుండా శుభ్రం చేసి నాణ్యమైన ధాన్యంను కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి మద్దతు ధర పొందాలని ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు.ఇప్పటి వరకు గాంధీనగర్ లో 28 లారీలు,బాలెంల లో 34 లారీలు, యర్కారం లో 6 లారీలు ధాన్యంను మిల్లలకు తరలించటం జరిగిందని నిర్వాహకులు కలెక్టర్ కు వివరించగా ఎక్కువ మంది హమాలీలను ఏర్పాటు చేసుకొని కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో డి ఎస్ ఓ మోహన్ బాబు,డి ఎం రాము,తహసీల్దార్ కృష్ణయ్య,ఏ ఓ సందీప్,ఏ ఈ ఓ లు,ఏ పి యం,పి ఏ సి ఎస్ కార్యదర్శిలు నాగరాజు,వెంకటరెడ్డి,నిర్వాహకులు వెంకటమ్మ పాల్గొన్నారు.



# ఆడబిడ్డ సంరక్షణ అందరి బాధ్యత

**“సేవ్ ద చైల్డ్” జిల్లాస్థాయి కార్యచరణ ప్రణాళిక పై ఏర్పాటు**

**గ్రామ పాలన అధికారులను చైల్డ్ ప్రొటెక్షన్ అధికారులుగా ఏర్పాటు చేయాలి**

**ప్రతి గ్రామపంచాయతీ లో విసిపిసి సమావేశాలను తప్పనిసరిగా నిర్వహించాలి**

**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

**నల్గొండ నవంబర్ 17 (ప్రజా జ్యోతి ప్రతినిధి):**

ఆడబిడ్డ సంరక్షణ అందరి బాధ్యత అని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో “సేవ్ ద చైల్డ్” జిల్లాస్థాయి కార్యచరణ ప్రణాళిక పై ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఇటీవల జిల్లాలో చోటు చేసుకున్న ఆడపిల్లల అక్రమ దత్తత, బాల్య వివాహాలు, లింగ నిర్ధారణ పరీక్షలు, బాల్య దశలోనే గర్భం దాల్చడం వంటి సంఘటనలను దృష్టిలో ఉంచుకుని ఆడబిడ్డను సంరక్షించుకోవాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. ఇందుకు గాను గ్రామ చైల్డ్ ప్రొటెక్షన్ కమిటీ (విసిపిసి) లో



పంచాయతీ కార్యదర్శి, అంగన్వాడీ టీచర్, గ్రామ పాలన అధికారులను చైల్డ్ ప్రొటెక్షన్ అధికారులుగా ఏర్పాటు చేయాలని, ప్రతి గ్రామపంచాయతీ లో విసిపిసి సమావేశాలను తప్పనిసరిగా నిర్వహించాలని, మారుమూల గిరిజన ప్రాంతాలలో లింగ నిర్ధారణ పరీక్షలు జరగకుండా పకడ్బంది తీసుకోవాలని, ఎవరైనా ఇలాంటి పరీక్షలు నిర్వహిస్తే వెంటనే సమాచారం తెలియజేసేందుకు టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేసి సమాచారం వచ్చే విధంగా చూడాలని జిల్లా




వైద్య ఆరోగ్యశాఖ అధికారిని ఆదేశించారు. గ్రామ విసిపిసి లాగానే మండలానికి ఒక కార్యచరణ ప్రణాళిక తయారు చేయాలని, ముఖ్యంగా సంఘటనలు ఎక్కువగా జరుగుతున్న పెద్దవూర, తిరుమలగిరి సాగర్, దామరచర్ల, పీఏ పల్లి వంటి మండలాలలో విస్తృతంగా అవగాహన కల్పించాలని, బాలికలతోపాటు, బాలుర పాఠశాలలో ప్రత్యేక చొరవ తీసుకొని అవగాహన కల్పించాలని చెప్పారు. ప్రతి గ్రామపంచాయతీలో బాల్య వివాహాలు, ఆడపిల్లల అక్రమదత్తత, బాల్య వివాహాలపై “దోస్తు” బాక్సులు ఏర్పాటు చేయాలని చెప్పారు. గ్రామాలలో పై సంఘటనలను తగ్గించడంలో సిడిపిఓలు, సూపర్వైజర్లు క్రియాశీలక పాత్ర పోషించాలన్నారు. ఆర్ సి ఓ లు పోలీస్ అధికారులతో సమన్వయ సమావేశం ఏర్పాటు చేసి విద్యార్థులకు ఫోక్సో, డ్రగ్స్ తదితర అంశాలపై అవగాహన కల్పించాలని ఆదేశించారు. జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ ఆడపిల్లల అక్రమ దత్తత, బాల్యవివాహాలు, చిన్న వయసులోనే గర్భం దాల్చడం, తదిత అంశాలపై అందరికీ అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని, ప్రత్యేకించి ఆడబిడ్డ సంరక్షణపై అవగాహన కల్పించాలని, ఇందుకు సంఘటనలు జరిగే ప్రాంతాలపై ఎక్కువ దృష్టి కేంద్రీకరించాలని, బాలికల హాస్టళ్లు, పాఠశాలలతో పాటు, బాలుర హాస్టల్లో కూడా అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని, జిల్లాకు సంబంధించిన ముఖ్యుల ద్వారా “ఆడపిల్ల ఇంటికి బలం” అనే విషయాన్ని స్పష్టంగా తెలియజేస్తే బాగుంటుందని సూచించారు. జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ కమిటీ అధ్యక్షులు కృష్ణ, స్థానిక సంస్థల ఇంచార్జి అదనపు కలెక్టర్ నారాయణ అమిత్, దేవరకొండ ఆర్డిఓ రమణారెడ్డి, గృహ నిర్మాణ శాఖ పీడీ రాజ్ కుమార్, చారుమతి ఎన్జీవో అధ్యక్షులు నాగసేనారెడ్డి, జిల్లా సంక్షేమ అధికారి కృష్ణవేణి, డీఈవో బిక్షపతి, తదితరులు, మాట్లాడారు. ఈ కార్యక్రమానికి నల్గొండ ఆర్డీవో వై. అశోక్ రెడ్డి, సంక్షేమ శాఖల అధికారులు, ఆర్ సి ఓ లు, తదితరులు హాజరయ్యారు.

# పత్తికి మద్దతు ధర కల్పించి,సిసిఐ కొనుగోలు కేంద్రాలను పెంచాలి - మాజీ శాసనసభ్యులు జూలకంటి రంగారెడ్డి

**దామరచర్ల, నవంబర్ 17,( ప్రజాజ్యోతి ):**



పత్తికి మద్దతు ధర కల్పించి, సీసీఐ కొనుగోలు కేంద్రాలను పెంచాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. సోమవారందామరచర్ల మండలం కల్లేపల్లి గ్రామంలో పత్తి పంటలను పరిశీలించి,పత్తి రైతులతో మాట్లాడారు.తెలంగాణ రాష్ట్రంలో వరి పంట తర్వాత పత్తిని ఎక్కువ సాగు చేస్తున్నారు. పెట్టుబడి కూడా ఎకరానికి 40 నుంచి 50 వేల వరకు పెట్టుబడి అవుతుం దన్నారు. కానీ విత్తనం వేసినప్పటినుంచి రైతులకు సమస్యలు ప్రారంభమవుతున్నాయి. విత్తనాలు దొరకగ, యూరియాఅందుబాటులో ఉండక నకిలీ పురుగు మందులతోటి ప్రకృతి వైపరీత్యాలతోటి అనేక ఇబ్బందులనుఎదుర్కొంటూ పంటలనుపండించిన తర్వాత పంటను అమ్ము కోవడానికి మార్కెట్ కెళ్తే కాపాస్ లో రిజిస్ట్రేషన్ చేయించుకోవాలనే నిబంధన తో రైతులు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని వారు తెలిపారు.ఈప్రభుత్వానికి ఏమైనా చిత్తశుద్ధి ఉంటే తక్షణమే రైతుకు గిట్టు బాటు ధర చెల్లించాలని, సీసీఐ కొనుగోలు కేంద్రాలు పెంచాలని ఎంతో కష్టపడి పంట అమ్మిన తర్వాత సిసిఐ వాళ్ళు పంటకు ధర చేసే డబ్బులు ఇస్తే బ్యాంకు వాళ్లుఅప్పుందని ఆ డబ్బులు కట్ చేసు కుంటున్నారని,పైసమస్యలు పరిష్కరించకపోతే రైతులతో ఆందోళనలు చెపడుతామని వారు తెలిపారు.ఈకార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేషన్న, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు వీరేపల్లి వెంకటేశ్వర్లు,సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు రవి నాయక్,సిపిఎం మండల కార్యదర్శి మాలోత్ వినోద్ నాయక్ ,గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి లావుడియా ఎర్రా నాయక్,దయానంద్ సుభాని,విజయ్ వెంకటయ్య, ప్రసాద్ లక్ష్మయ్య,హచ్చు తదితరులు పాల్గొన్నారు.

# కానిస్టేబుల్ రోడ్డు ప్రమాద స్థలం పరిశీలించిన ఎస్పీ నరసింహ ఐపిఎస్ గారు.

## - తనిఖీల సమయంలో పోలీసు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి.

**నాగారం నవంబర్ 17 ప్రజా జ్యోతి.**



ప్రజల భద్రత రక్షణలో భాగంగా నాగారం పోలీస్ స్టేషన్ పరిధి నాగారం మండల కేంద్రంలో జనగామ రహదారిపై వాహనాల తనిఖీలు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ కమలాకర్ రోడ్డు ప్రమాదంలో మరణించిన సంగతి తెలిసిందే. రోడ్డు ప్రమాదం జరిగిన స్థలాన్ని జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ గారు ఈరోజు సంబంధిత పోలీస్ అధికారులతో కలిసి పరిశీలించారు ప్రమాదం జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ వాహనాల తనిఖీలు నిర్వహిస్తున్న సమయంలో పోలీసు సిబ్బంది అత్యంత అప్రమత్తంగా ఉండాలని జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు. తనిఖీలు నిర్వహించే చోట బారికెడ్స్ ఏర్పాటు చేసుకోవాలని, తనిఖీలు నిర్వహించే చోట ఎక్కువ లైటింగ్ ఉండేలా చూసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ ప్రసన్నకుమార్, సిఐ నాగేశ్వరరావు, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రామారావు, రోడ్ సేఫ్టీ సిబ్బంది ఉన్నారు.

# ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యం

## జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్

## గ్రీవెన్స్ లో పలు ఫిర్యాదులను పరిశీలించి మాట్లాడిన ఎస్పీ

**నల్గొండ టౌన్ నవంబర్ 17 (ప్రజా జ్యోతి)**

ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని జిల్లా ఎస్పీ తెలిపారు.ప్రజల సౌకర్యార్థం జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం గ్రీవెన్స్ డే నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన దాదాపు 28 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. ఫిర్యాదుదారులతో మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై వేగంగా స్పందించి పోలీసు సేవలు అందజేయాలని అధికారులకు సూచించారు. ప్రతి ఫిర్యాదుదారునికి భరోసా, నమ్మకం కలిగించాలని,ప్రజల యొక్క ఫిర్యాదులను స్వీకరించడానికి జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రత్యేక విభాగం పని చేస్తున్నదని, ప్రతి ఫిర్యాదును ఆన్ లైన్ లో పొందుపరుస్తూ నిత్యం పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు.



# వర్ధమాన్ కోట బ్రహ్మంగారి ఆలయంలో కార్తీక వైభవం



**నాగారం నవంబర్ 17 ప్రజా జ్యోతి.**

వర్ధమానుకోట గ్రామంలోని శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయంలో కార్తీక చివరి సోమవారం వేడుకలు ఘనంగా జరిగాయి. శివునికి ప్రీతికరమైన కార్తీక మాసం సందర్భంగా నెల రోజుల పాటు విశేష పూజలు చేశారు. చివరి సోమవారం కావడంతో గ్రామంలోని మహిళలు, భక్తులు అధిక సంఖ్యలో ఆలయానికి విచ్చేసి దీపాలు వెలిగించారు. దీపాల కాంతులతో ఆలయం దేదీప్యమానంగా కళకళలాడింది. ఈ సందర్భంగా ఆలయంలో ఏర్పాటు చేసిన ఐదు అడుగుల అగరుబత్తి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అర్చకులు శ్రీ బొల్లోజు. బ్రహ్మాచారి ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం గ్రామానికి చెందిన సైరెడ్డి. వీరాంజిరెడ్డి,అనుముల. శివనాగప్రసాద్ ఆలయానికి సమర్పించిన పులి హెూర ప్రసాదాన్ని భక్తులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పుర ప్రముఖులు, యువకులు పాల్గొని ,స్వచ్ఛంద సేవలు అందించారు.

# కార్పోరేట్ శక్తుల నుంచి నాయి బ్రాహ్మణుల వృత్తిని కాపాడాలి

## హైదరాబాదులో ఈనెల 18న నాయి బ్రాహ్మణుల పాదయాత్ర

**సంస్థాన్ నారాయణపురం,**

నవంబర్ 17, (ప్రజాజ్యోతి) : కార్పొరేట్ శక్తుల నుంచి ప్రభుత్వం నాయి బ్రాహ్మణుల వృత్తిని కాపాడాల్సిన అవసరం ఏర్పడిందని నాయి బ్రాహ్మణ జన జాగృతి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి శికిలమెట్ల ప్రభాకర్ అన్నారు. సోమవారం ఆయన సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. నాయి బ్రాహ్మణుల వృత్తిలోకి కార్పొరేట్ సంస్థలు ప్రవేశించి తమ కులవృత్తిని దెబ్బ తీస్తున్నాయని ఆరోపించారు. వారి నుంచి తమ వృత్తిని కాపాడుకోవడానికి, ఆధునిక షాపులను ప్రారంభించడానికి ప్రభుత్వం వడ్డీ లేని రుణాలను 5 లక్షల నుంచి 10 లక్షల వరకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం భర్తీ చేసే నామినేటెడ్ పదవుల్లో నాయి బ్రాహ్మణులకు అవకాశం ఇవ్వాలన్నారు. రాజకీయ, విద్యా, ఉపాధి రంగాల్లో వెనుకబడిన తమ కులస్తులకు ప్రభుత్వం అండగా ఉండాలని కోరారు. అందుకోసమే ఈనెల 18న హైదరాబాద్ ఎల్బీనగర్ లోని శ్రీకాంత్ ఆచారి విగ్రహం నుంచి ట్యాంక్ అంబేద్కర్ విగ్రహం వరకు పాదయాత్ర నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సమస్యల పరిష్కారం కోసం నాయి బ్రాహ్మణులంతా పెద్ద ఎత్తున ఈ పాదయాత్రలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ విలేకరుల సమావేశంలో నాయి బ్రాహ్మణ సంఘం నాయకులు సికిలమెట్ల శ్రీనివాస్, దోమలపల్లి కిరణ్ కుమార్, ఎస్ స్వామి, సికీలమెట్ల మహేష్ తదితరులు పాల్గొన్నారు.



# గరిడేపల్లి తహసిల్దార్ బదిలీ



గరిడేపల్లి,నవంబర్ 17(ప్రజా జ్యోతి):

గరిడేపల్లి లో పనిచేస్తున్న తహసిల్దార్ బండ కవిత సోమవారం బదిలీ అయ్యారు. గరిడేపల్లి లో గత రెండు సంవత్సరాలుగా పనిచేస్తున్న తహసిల్దార్ బండ కవిత డిప్యూటేషన్ పై హుజూర్నగర్ కు బదిలీ అయ్యారు.ఇన్చార్జి తహసీల్దారుగా గరిడేపల్లిలో డిప్యూటీ తహసిల్దార్ గా పనిచేస్తున్న స్రవంతికి అదనపు బాధ్యతలు అప్పచెప్పారు.ఈ మేరకు ఉన్నత అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు.గరిడేపల్లి తహసిల్దారుగా ప్రస్తుతం స్రవంతి అదనపు బాధ్యతలు నిర్వహించనున్నారు.

# ఎమ్మెల్యే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

### మాజీ ఎంపీపీ చుండూరు వెంకటేశ్వరరావు

అనంతగిరి ,నవంబర్ 17 (ప్రజాజ్యోతి):



ఎమ్మెల్యే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మాజీ ఎంపీపీ చుండూరు వెంకటేశ్వరరావు ఓ ప్రకటన ద్వారా తెలిపారు.మండల పరిధిలోని వాయిల సింగారం ఎన్ హెచ్ ఎమ్ నిధులతో రూ.20లక్షలతో నిర్మించిన పల్లె దవాఖాన నూతన భవన ప్రారంభోత్సవానికి ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి హాజరు కానున్నట్లు తెలిపారు.మండలంలోని పార్టీ నాయకులు,మాజీ ప్రజాప్రతినిధులు,నాయకులు,కార్యకర్తలు భారీ సంఖ్యలో హాజరు కావాలన్నారు.మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి నేతృత్వంలో మునుపెన్నడూ లేనివిధంగా మండలం అభివృద్ధిలో ముందుకు వెళ్తుందని అన్నారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలో వచ్చిన అనతికాలంలోనే కోట్ల రూపాయలతో నిధులు కేటాయించి గ్రామాలను ప్రగతి పథంలోకి నడిపిస్తున్న ఘనత మంత్రి,ఎమ్మెల్యే లకే ధక్కినదని అన్నారు.

## పలు అభివృద్ధి పనులకు భూమి పూజలు చేసిన తెలంగాణ ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య



యాదగిరిగుట్ట నవంబర్17(ప్రజా జ్యోతి)



యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండల కేంద్రంలో పలు అభివృద్ధి పనులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య భూమి పూజలు చేశారు..రాజపేట మండల కేంద్రంలో గౌడ కుల సంఘ భవనం, గొల్ల కురుమ కుల సంఘ భవన నిర్మాణం పనులకు శంకుస్థాపన చేశారు..

# రైతుల శ్రేయస్సే ప్రభుత్వ ధ్యేయం: నాగార్జునసాగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి








నిడమానూరు,నవంబర్ 17(ప్రజాజ్యోతి)

:రైతుల శ్రేయస్సే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని నాగార్జునసాగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి అన్నారు. వెనిగండ్ల పిఏసిఎస్ ఆధ్వర్యంలో సోమవారం రాజన్న గూడెం గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను నాగార్జునసాగర్ ఎమ్మెల్యే జయవీర్ రెడ్డి ప్రారంభించారు . అదేవిధంగా వెనిగండ్ల పిఏసిఎస్ ఆధ్వర్యంలో సూరేపల్లి గ్రామాల్లో ధాన్యం కొనుగోలు ఎంఎల్ సి మంకెన చిన్న కోటిరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించేందుకు ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందన్నారు. దళారులకు విక్రయించి నష్టపోకుండా కొనుగోలు కేంద్రాల్లో అమ్ముకొని మద్దతు ధర ఏ గ్రేడ్ రూ.2389,బి గ్రేడ్ రెండో రకం రూ.2369 పొందాలని సూచించారు.ఐకేపీ కొనుగోలు కేంద్రాలకు సన్నరకం వరి పండించిన రైతులకు రూ.500/- బొనస్ ఇస్తున్నామన్నారు .రైతులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా వసతులు కల్పించాలని అధికారులను ఆదేశించారు.అనంతరం స్థానిక ఎమ్మెల్యే జయవీర్ రెడ్డి నీ వెనిగండ్ల పిఏసిఎస్ సొసైటీ ఆధ్వర్యంలో సోసైటి చైర్మన్ కోప్పోలు వెంకటరామారావు, సిఈవో నల్లపురాజు వెంకన్న, డైరెక్టర్ లు కలిసి ఘనంగా శాలువాలతో సత్కరించారు.ఈకార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ అంకతి సత్యం,వెనిగండ్ల పిఏసిఎస్ చైర్మన్ కోప్పోలు వెంకటరామారావు,తహశీల్దార్ జంగాల కృష్ణయ్య లు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నందికొండ మట్టారెడ్డి, మాజీ సర్పంచ్ లు విజయ్,ముంగి శివమారయ్య ,మాజీ ఎంపిటిసి మజ్జిగపు లక్ష్మీ వెంకట్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉమ్మడి అనంద్ రెడ్డి, మెరుగు శ్రీనివాస్, వెంకన్న గౌడ్, చేకూరి వంశీ,వెనిగండ్ల తాజా మాజీ సర్పంచ్ పోలే డేవిడ్,కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కొండ శ్రీనివాస్ రెడ్డి,సీఈవో నల్లపురాజు వెంకన్న ,ఏవో ముని కృష్ణ,జంగిలి ప్రభాకర్,తోట వెంకటేశ్వర్లు,ఆవుల జానకి రాములు, మాజీ పిఏసిఎస్ చైర్మన్ బత్తుల అశోక్,సోసైటి డైరెక్టర్ లు పోలే రవి,ఏఈవో తనుజ, మానిటరింగ్ ఆఫీసర్ లక్ష్మీ, రైతులు తదితరులు పాల్గొన్నారు.అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకట్, సింహాద్రి, ఉపాధ్యాయులు కలిసి ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి ని సన్మానించారు.

# పలు శివాలయాల్లో ప్రత్యేక పూజలు చేసిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య

యాదగిరిగుట్ట నవంబర్17(ప్రజా జ్యోతి)



యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం సైదాపూర్ గ్రామంలోని శ్రీ వీరభద్ర స్వామి ఆలయంలో రాజపేట మండల కేంద్రంలోని శివాలయంలో సోమవారం ఉదయం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య బీర్ల ఫౌండేషన్ చైర్ పర్సన్ అనిత ప్రత్యేక పూజలు నిర్వహించారు..





# ఆటో ఫైనాన్స్ భారంతో యువ రైతు మృతి

**మునుగోడు, నవంబర్,17, (ప్రజా జ్యోతి)**



మునుగోడు పట్టణ కేంద్రంలో నీ పిట్టల సూరేందర్ తండ్రి బుచ్చయ్య, వయస్సు 27 సంవత్సరాలు, కులం ముదిరాజు అనే వ్యక్తి ఆరు ఎకరాల భూమి కౌలుకు తీసుకొని పత్తి పంట వేయడం జరిగిందిఈ మధ్య కాలంలో కురిసిన వర్షానికి పత్తి పంట దిగుబడి రాకపోవడంతో తీవ్రంగా నష్టం చూశారు అంతేకాకుండా ఫైనాన్స్లో ఆటో తీసుకోవడం ఆటో కోసం మూడు లక్షల రూపాయలు అప్పు చేయడం తో మరియు ఆటో ఫైనాన్సులు కట్టడం భారమైంది. అందుకు మనస్థాపనికి గురైన సురేందర్ ఆదివారం నాడు సాయంత్రం సమయంలో పురుగుల మందు బీర్లో కలుపుకొని అతను కౌలుకు చేస్తున్న భూమి వద్ద వెళ్లి ఆత్మహత్య చేసుకున్నారు.

# కన్నుల పండుగ గా కార్తీక సోమవారం





యాదగిరిగుట్ట నవంబర్ 17(ప్రజాజ్యోతి)కార్తీక సోమవారం సందర్భముగా శివాలయములో దీపారాధన నిర్వహించారు కార్యక్రమంలో పూజారులు, ఆలయ అర్చకులు మరియు భక్తులు పాల్గొన్నారు.....



# శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని దర్శించుకున్న రమేష్ ఐ పి ఎస్ ఐ జి.



**యాదగిరిగుట్ట నవంబర్17(ప్రజా జ్యోతి)**
శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారిని దర్శించుకున్న తెలంగాణ స్పోర్ట్స్ మరియు లాజిస్టిక్స్ రమేష్ ఐ పీ ఎస్ కుటుంబ సమేతముగా



శ్రీ స్వామి వారిని దర్శించుకున్నారు అర్చకులు వారికి వేద ఆశీర్వచనం చేసి స్వామి వారి ప్రసాదం అందించారు

# 19న అన్నదాత సుఖీభవ కింద నిధులు జమ

## కడప జిల్లా కమలాపురంలో చంద్రబాబు అందచేత

## అధికారులతో సమీక్షించిన మంత్రి అచ్చన్నాయుడు

**అమరావతి,**

ఈనెల 19న రెండోవిడత అన్నదాత సుఖీభవ పథకం కింద ప్రభుత్వం నిధులు విడుదల చేయాలని నిర్ణయించింది. అదేరోజు కేంద్రం పిఎం కిసాన్ పథకం కింద రెండు వేలు విడుదల చేయనుంది. దీంతో రాష్ట్రం కూడా ఐదువేలు తమవంతుగా విడుదల చేయనుంది. ఈ నెల 19న 'అన్నదాత సుఖీభవ' పథకం అమలుకు ప్రభుత్వం సన్నద్ధమవుతున్న విషయం తెలిసిందే. అదే రోజు పీఎం కిసాన్ పథకం కింద నిధులను కేంద్రం విడుదల చేయనుంది. ఈ నెల 19న వైయస్సార్ కడప జిల్లా కమలాపురం నియోజకవర్గంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, అధికారులు, ప్రజాప్రతినిధుల తో కలిసి రైతుల ఖాతాల్లో నిధులను జమచేయ నున్నట్లు వ్యవసాయశాఖ మంత్రి అచ్చన్నాయుడు తెలిపారు. అన్నదాత సుఖీభవ – పీఎం కిసాన్ పథకం రెండో విడత అమలుపై వ్యవసాయ శాఖ అధికారులతో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు సోమవారం సమీక్ష నిర్వహించారు. టెలీ కాన్ఫరెన్స్ ద్వారా వ్యవసాయ శాఖ ముఖ్య కార్యదర్శి, డైరెక్టర్, అన్ని జిల్లాల వ్యవసాయ శాఖ జేడీలకు మంత్రి దిశానిర్దేశర చేశారు. అలాగే.. అర్హులైన రైతులు చనిపోయిన పక్షంలో వారి వారసులకు డెత్ మ్యూటేషన్ చేసి ఈ పథకం వర్తించేలా చర్యలు తీసుకోవడంతో పాటు ఎన్పీసీఏలో ఇన్ యాక్టివ్‌గా ఉన్న ఖాతాలను యాక్టివేట్ చేయాలని వ్యవసాయ శాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అన్నదాత సుఖీభవ పథకం అర్హత ఉన్నవారు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకునే విధానాన్ని సులభతరం చేయాలని అధికారులకు స్పష్టం చేశారు. అన్నదాత సుఖీభవ పథకం కింద రెండో విడత 46,62,904 లక్షల మంది రైతులకు ప్రయోజనం చేకూరనుంది. ఈ విడతలో రాష్ట్రం వాటా రూ.5 వేలు, కేంద్రం వాటా రూ.2 వేలు మొత్తం రూ .7 వేలు అన్నదాత సుఖీభవ నిధులు రైతుల ఖాతాల్లోకి జమకానున్నాయి. అన్నదాత సుఖీభవ – పీఎం కిసాన్ పథకం కింద రూ.3077.77 కోట్లు రైతుల ఖాతాల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జమ చేయనున్నాయి.

# నేడు టిటిడి ఆర్జిత సేవా టిక్కెట్లు విడుదల

## ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకుంటేనే లభ్యం

**తిరుమల**

కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల శ్రీవారి ఆర్జిత సేవ టికెట్లను తిరుమల తిరుపతి దేవస్థానం మంగళవారం విడుదల చేయనుంది. ఈ నెల 18న ఉదయం 10 గంటలకు ఆర్జిత సేవలైన సుప్రభాతం, తోమాల, అర్చన, అష్టదళ పాదపద్మారాధన సేవల ఫిబ్రవరి కోటా టికెట్లను ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉంచనుంది. ఆసక్తి కలిగిన భక్తులు వీటిని బుక్ చేసుకోవచ్చని అధికారులు వెల్లడించారు. ఆర్జిత సేవా టికెట్లను ఎలక్ట్రానిక్ లక్కీడిప్ ద్వారా జారీ చేస్తారు. లక్కీడిప్ రిజిస్ట్రేన్‌కు ఈనెల 20 ఉదయం 10 గంటల వరకు ఆన్‌లైన్‌లో వివరాలు నమోదు చేసుకోవచ్చు. టికెట్లు పొందిన భక్తులు నవంబర్ 20 నుంచి 22 మధ్యాహ్నం 12 గంటలలోపు నగదు చెల్లించాల్సి ఉంటుంది. ఇక కల్యాణోత్సవం, ఊంజల్‌సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్ర దీపాలంకార సేవ, శ్రీవారి సాలకట్ల తెప్పోత్సవం టికెట్లను ఈ నెల 21న ఉదయం 10 గంటలకు విడుదల చేస్తారు. వర్చువల్ సేవలు, వాటి దర్శన స్లాట్లకు సంబంధించిన కోటా వి డుదల మధ్యాహ్నం 3 గంటలకు ఉంటుంది. అదేవిధంగా అంగప్రదక్షిణ టోకెన్ల కోటాను 24న ఉదయం 10 గంటలకు, శ్రీవాణి ట్రస్టు బ్రేక్ దర్శనం టికెట్ల కోటాను 11 గంటలకు, వృద్ధులు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్థులు, దివ్యాంగులకు ఉచిత ప్రత్యేక ప్రవేశ దర్శన టోకెన్లను నవంబర్ 24న మధ్యాహ్నం 3 గంటలకు ఆన్‌లైన్‌లో విడుదల చేస్తారు. ప్రత్యేక ప్రవేశదర్శనం రూ.300 టికెట్ల కోటాను నవంబర్ 25న ఉదయం 10 గంటలకు టీటీడీ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉం చుతారు. తిరుమల, తిరుపతిల్లో అద్దె గదుల బుకింగ్ కోటా మధ్యాహ్నం 3 గంటలకు జారీ అవుతుంది. భక్తుల వెబ్‌సైట్‌లోనే ఆర్జిత సేవలు, సేవా టికెట్లను బుక్ చేసుకోవాలని టీటీడీ వెల్లడించింది.

# సౌదీ ప్రమాద ఘటనపై చంద్రబాబు దిగ్బ్రాంతి

## సంతాపం వ్యక్తం చేసిన పవన్ కళ్యాణ్

అమరావతి, సౌదీ అరేబియాలో జరిగిన బస్సు ప్రమాదంపై ఏపీ సీఎం చంద్రబాబు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ఘటన తనను తీవ్రంగా కలచివేసిందని పేర్కొన్నారు. ఉమ్రా యాత్రకు వెళ్లిన వారు మరణించడం బాధాకరమన్నారు. మృతుల ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. వారి కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. సౌదీ అరేబియాలో జరిగిన ప్రమాదంపై ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రమాదంలో పలువురు యాత్రికులు మరణించడం బాధాకరమన్నారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ప్రమాదంపై ఏపీ మంత్రి నారా లోకేశ్ సంతాపం వ్యక్తం చేశారు. మృతులకు నివాళు లర్పిస్తున్నట్లు పేర్కొన్నారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. సౌదీ అరేబియాలో విషాద ఘటన చోటుచేసుకుంది. మదీనాకు సమీపంలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో 45 మంది హైదరాబాదీలు మృతిచెందారు. యాత్రికులతో వెళ్తోన్న బస్సు.. డీజిల్ ట్యాంకర్‌ను ఢీకొనడంతో ఈ దుర్ఘటన జరిగింది.